# MODULE – 4 ప్రధాన పంటల వృద్ధి

**Module-4**

**Growth performance of major agricultural commodities in Andhra Pradesh - production and processing trends in exports and imports of major agricultural commodities.**

**ESSAY QUESTIONS & ANSWERS.**

**ప్ర. 1. ఆంధ్రప్రదేశ్ లో ప్రధాన వ్యవసాయ ఉత్పత్తుల వృద్ధిని తెలియజేయండి?**

ఆంధ్రప్రదేశ్ లో ఆర్థిక వ్యవస్థలో ప్రధానమైన వ్యవసాయరంగం రాష్ట్రంలోని సగం జనాభాకు పైగా జీవనాధారాన్ని అందిస్తోంది. వస్త్ర పరిశ్రమ, పంచదార, పొగాకు, వంటనూనెలు మొదలైన వ్యవసాయాధారిత పరిశ్రమలకు ముడి పదార్థాలను వ్యవసాయరంగం సప్లయ్ చేస్తుంది. ఎగుమతి వ్యాపారానికి సంబంధించి కూడా వ్యవసాయరంగం ముఖ్య భూమికను నిర్వర్తిస్తుంది. పారిశ్రామికరంగంలో ఉత్పత్తియైన వస్తువులకు తగిన డిమాండ్ను సృష్టించటం, ప్రణాళికలు విజయవంతం కావటం అనేది చాలావరకు వ్యవసాయరంగం పనితీరుపై ఆధారపడి ఉంది.

భారతదేశంతో పోల్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రం మొత్తం సాగుభూమి 1995 నుంచి 2001 సంవత్సరం నాటికి 8.4 శాతం నుంచి 7.2 శాతం తగ్గినట్లుగా కనపడుతున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వాటాను అఖిలభారతస్థాయితో పోల్చినప్పుడు 195556 సంవత్సరంలో మొత్తం నికర సాగుభూమి, నీటిపారుదల, సౌకర్యాలు కలిగింది. 12.5 శాతం, 12.1 శాతంగా ఉంది. 2000-01 నాటికి అది 79 శాతం, 8.3 శాతానికి తగ్గినట్లుగా తెలుస్తుంది. అదే కాలంలో రాష్ట్ర ఆహారధాన్యాల ఉత్పత్తి మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో పైన పేర్కొన్న కాలంలో 8.1 శాతం నుంచి, 63 శాతం తగ్గినట్లుగా లెక్కలు చెప్తున్నాయి. కరువు పీడిత ప్రాంతాలలో సాగయ్యే వ్యవసాయన్ని మెట్ట సేద్యంగా, సాగునీటి వసతులు లేకుండా సాగించే అన్ని తరహాల సేద్యాన్ని వర్షాధార సేద్యంగా ఇటీవల కాలంలో చెప్పటం జరుగుతుంది. **ప్రధాన వ్యవసాయపంటల ఉత్పత్తి (వ్యవసాయ ఉత్పత్తుల ప్రభావం):**

వ్యవసాయ పంటలను ముఖ్యంగా రెండు పంటలుగా విభజించారు.

**(a).ఆహారపంటలు :** వరి, గోధుమ, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు ముఖ్యమైన ఆహార పంటలు.

**(b). ఆహారేతరపంటలు:** ప్రత్తి, పొగాకు, జనుము ముఖ్యమైన ఆహారేతర పంటలు.

మనం స్వాతంత్ర్యం పొందిన నాటి నుంచి ముఖ్యమైన వర్షాధార పంటలు వాటి ఉత్పత్తి సామర్థ్యాలను పరిశీలించినప్పుడు వివిధ దశలు కనిపిస్తాయి. నూనెగింజలు ఉత్పత్తి గత యాభై సంవత్సరాలలో రెట్టింపు అయింది. సాగునీటి లభ్యత ఉన్న భూముల విస్తీర్ణం పెరగటం ఈ పెరుగుదలకు ఒక కారణం. పప్పుధాన్యాల ఉత్పత్తి సామర్థ్యాన్ని పరిశీలిస్తే కూడా ఇదే పరిస్థితి ఉంది. కొన్ని ముతక ధాన్యాలయిన మొక్కజొన్న, ఇతర తృణధాన్యాల ఉత్పత్తి స్థాయి పెరిగింది. వీటి పెరుగుదలకు సంకరజాతి విత్తనాలు అందుబాటులోకి రావడం ముఖ్యకారణం. మొత్తం మీద వర్షాధారంగా సాగయ్యే భూముల ఉత్పత్తి హెక్టారుకు ఒక టన్ను ఉంటే నీటిపారుదల సౌకర్యాలు ఉన్న భూములలో మాత్రం హెక్టారుకు మూడు టన్నులు ఉంది.

ఇతర పంటల కింద ఉన్న భూమి విస్తీర్ణాన్ని వైశాల్యంతో పోలిస్తే ముఖ్యంగా ఆహారధాన్యాలు పండించే భూమి వైశాల్యంలో పెరుగుదల గణనీయంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ లో పంటల తీరులో క్రింది లక్షణాలను గుర్తించవచ్చు. అవి :

(1) మొత్తం సాగుబడి అయ్యే భూమిలో ఆహార పంటల భూమి ప్రాధాన్యత వహిస్తుంది.

(2) ఆహార పంటలలో పప్పుధాన్యాలను పండించే భూమి తగ్గుదలలో ఉంటుంది.

(3) ఆహారేతర పంటల భూమి పెరుగుదలశాతం, ఆహార పంటల కంటే ఎక్కువగా ఉంది.

**వ్యవసాయ ఉత్పత్తులు:**

| పంటలు | 2010-11 | 2013-14 | 2016-17 kgs/Ha |
|---|---|---|---|
| వరి | 11825 | 11990 | 12033 |
| జొన్నలు | 156 | 266 | 315 |
| సజ్జలు | 88 | 82 | 720 |
| మొక్కజొన్న | 1889 | 2213 | 1944 |

ఆహార, ఆహారేతర మొత్తం పంటల విస్తీర్ణం 2002 -03లో 73.22 లక్షల హెక్టార్ల నుంచి క్రమంగా పెరిగి 2007-08 నాటికి 85.47 లక్షల హెక్టార్లకు పెరిగింది. అయితే ఆ తర్వాత కొంత తగ్గినట్లు తెలుస్తుంది. 2010-11 సంవత్సరంలో మొత్తం పంటల విస్తీర్ణం గరిష్టంగా, 86.44 లక్షల హెక్టార్లకు చేరింది. 2002-15 మధ్య కాలంలో మొత్తం పంటల కింది భూమి విస్తీర్ణం నిలకడగా లేక మార్పులు చెందుతున్నట్లు గ్రహించవచ్చు. ఆహారేతర పంటల కింద భూమి
విస్తీర్ణంలో మార్పులే దీనికి కారణం.

ఆహార పంటలైన వరి, గోధుమ, చిరుధాన్యాలు, పప్పుధాన్యాల కింద ఉన్న భూమి, విస్తీర్ణం, 2002-03లో, 47.91 లక్షల హెక్టార్లు నుంచి 2014-15లో 52.02 లక్షల హెక్టార్లకు చేరుకుంది. అంటే ఆహార పంటల కింది భూమి విస్తీర్ణం సగటున సంవత్సరానికి 31550 హెక్టార్లు పెరిగి ఈ 13 సంవత్సరాల కాలంలో 4.10 లక్షల హెక్టార్ల వృద్ధిని నమోదు చేసింది. 2002-2008 సంవత్సరాలలో క్రమంగా పెరిగిన ఆహార పంటల కింది విస్తీర్ణం ఆ తర్వాత అనేక మార్పులు చెందాయి.

ఆహార పంటల విస్తీర్ణం కృష్ణా, తూ.గోదావరి, ప. గోదావరి, గుంటూరు, కర్నూలు జిల్లాల్లో అధికంగా ఉంది. రాష్ట్రంలోని ఆహార పంటల కింది విస్తీర్ణం మొత్తంలో 54.11 శాతం ఈ అయిదు జిల్లాల్లో ఉంది. రాయలసీమలోని మిగిలిన చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాలో ఆహారపంటల విస్తీర్ణం అత్యల్పంగా ఉంది. ప్రాంతాల వారీగా విశ్లేషిస్తే రాష్ట్రంలో ఆహారపంటల కింది భూవిస్తీర్ణంలో నాలుగవ వంతుకంటే తక్కువ రాయలసీమలోనూ, 75.56 శాతం కోస్తాంధ్ర ప్రాంతంలో ఉన్నట్లు తెలుస్తుంది.

ఆహారధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు మొత్తాన్ని ఆహార పంటల మొత్తంగా పరిగణిస్తారు. పట్టికలో వివరాల ప్రకారం రాష్ట్రంలో ఆహారధాన్యాలు, చిరుధాన్యాల కింద ఉన్న విస్తీర్ణం మార్పులు చెందుతూ 2009-10లో 27.32 లక్షల హెక్టార్ల

నుంచి 2014-15 నాటికి 29.21 లక్షల హెక్టార్లకు పెరిగింది. అంటే సగటున ప్రతి సంవత్సరం ఆహారధాన్యాలు చిరుధాన్యాల ఉత్పత్తి 2.54 లక్షల టన్నులు పెరిగింది.

పప్పుధాన్యాలు కింది విస్తీర్ణం 2009-10 నుంచి 2012-13 వరకు పెరిగి ఆ తర్వాత తగ్గింది. అయితే వీటి ఉత్పత్తి 2009-15 మధ్య కాలంలో తక్కువ మార్పులు చెందినది.ఈ కారణాల వల్ల మొత్తం ఆహార పంటల కింది భూమి విస్తీర్ణంలో కూడ మార్పులు తక్కువగా నున్నవని తెలుస్తుంది. అయితే ఆహారపంటల మొత్తం ఉత్పత్తి సగటున సంవత్సరానికి 2.30 లక్షల టన్నులు పెరిగింది.

నూనెగింజల కింది విస్తీర్ణం 2010-15 మధ్య 4.59 లక్షల హెక్టార్లు తగ్గింది. అంటే సగటున సంవత్సరానికి 0.92 లక్షల హెక్టార్లు తగ్గింది. అయితే నూనె గింజల 'ఉత్పత్తి 2010-15 మధ్యకాలంలో చాలా మార్పు చెందిన తగ్గినట్లుగానే తెలుస్తుంది.

హెక్టారుకు నూనె గింజల ఉత్పత్తిలో రాష్ట్ర సగటు 1.05 టన్నులుగా ఉండగా రాయలసీమ సగటు 0.49 టన్నులు, కోస్తాంధ్ర సగటు 3.75 టన్నులుగా ఉంది. ఈ వ్యత్యాసాలకు భూసారం, నీటిపారుదల సౌకర్యాలలోని వ్యత్యాసాలే కారణమని చెప్పవచ్చు.

రాష్ట్రంలోని మొత్తం పప్పుధాన్యాల విస్తీర్ణంలో 60.0 శాతం కోస్తాంధ్రలోనూ, 40.0 శాతం రాయలసీమలోనూ ఉంది. అయితే మొత్తం నూనె గింజల విస్తీర్ణంలో దాదాపు 23.0 శాతం రాయలసీమలోనే ఉంది. ఈ విషయాలను బట్టి ఆహారధాన్యాల విస్తీర్ణంలో కోస్తాంధ్రప్రాంతం, నూనెగింజల విస్తీర్ణంలో రాయలసీమ ప్రాంతం విశిష్టతలను కలిగి ఉన్నాయి.

## ఆంధ్రప్రదేశ్ లో పంటల తీవ్రత, పంటల తీరు :

నిర్ణీత భూవిస్తీర్ణంలో సంవత్సరంలో ఎన్నిసార్లు ఒక పంటను పండించారో తెలిపే సూచీని పంటల తీవ్రత అంటారు. నిర్దిష్ట కాలంలో వివిధ పంటల కింద ఉన్న భూమి విస్తీర్ణాన్ని తెలియచేయడాన్ని పంటల తీరుగా చెప్పవచ్చు. దీర్ఘకాలంలో వివిధ పంటల కింద భూవిస్తీర్ణంలో వచ్చే మార్పులను కూడా పంటల తీరు తెలియజేస్తుంది. 2009-16 మధ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో పంటల తీవ్రత, పంటల తీరు వివరాలు క్రింది పట్టికలో చూపబడ్డాయి.

### ఆంధ్రప్రదేశ్ లో పంటల తీవ్రత, పంటల తీరు సూచీ సంఖ్యలు

| సంవత్సరం | నికరసాగు విస్తీర్ణం | పంటల తీవ్రత | పంటల తీరు | హెక్టారుకు ఉత్పాదకత |
|---|---|---|---|---|
| 2009-10 | 93.39 | 98.34 | 88.18 | 106.66 |
| 2010-11 | 103.64 | 100.75 | 110.27 | 99.71 |
| 2011-12 | 99.91 | 96.26 | 98.25 | 102.20 |
| 2012-13 | 98.37 | 96.99 | 94.46 | 104.15 |
| 2013-14 | 99.83 | 98.03 | 101.87 | 112.33 |
| 2014-15 | 94.65 | 97.05 | 91.79 | 121.41 |

**(Source : Base year 2007-08 Statistical Abstract of AP.)**

2010-2011 సంవత్సరంలో సాగు విస్తీర్ణం, పంటల తీవ్రత ఎక్కువగా ఉండి. పంటల తీరు కూడా బాగా మార్పు చెందినట్లు తెలుస్తుంది. అయితే 2010-11 లో హెక్టారుకు పంటల

ఉత్పాదకతలో తగ్గుదల కనిపిస్తుంది. అంటే పంటల తీవ్రత పెరిగితే ఉత్పాదకత తగ్గుతుందనే భావన కలుగుతుంది.

**పంటల తీరుతెన్నులను ప్రభావితంచేసే అంశాలు :**

పంటల తీరుతెన్నులను సాధారణంగా ప్రకృతి సిద్ధమైన కారకాలు (ఉదాహరణకు వర్షం, శీతోష్ణస్థితి, భూసారం) నిర్ణయిస్తాయి. వీటితోపాటుగా సాంకేతిక కారకాలు కూడా పంటల తీరు తెన్నులను ప్రభావితం చేస్తాయి.

**1. సహజసిద్ధమైన లేదా ప్రకృతిసిద్ధమైన అంశాలు :** భూమి స్వభావం, శీతోష్ణస్థితి, వర్షపునీటి పరిమాణం మొదలైన వాటిని ప్రకృతి సిద్ధమైన కారకాల కింద చెప్పవచ్చు. ఆ కారకాలు ఒక ప్రాంతంలోని పంటల తీరుతెన్నులను ప్రభావితం చేస్తాయి.

**2. చారిత్రక అంశాలు:** మానవుని అవసరాల దృష్ట్యా, వ్యవసాయదారుని సామర్థ్యం దృష్ట్యా లేదా ప్రత్యేకంగా అనుకోకుండానే కొన్ని దశాబ్దాల నుంచి ఒకే రకమైన లేదా వివిధ రకాల పంటలను పండించటం వ్యవసాయదారులకు ఆనవాయితీగా ఉండవచ్చు.

**3. సాంఘికాంశాలు:** సాంఘిక వాతావరణం, సంప్రదాయాలు, ఆచారాలు కూడా కొంత మేరకు పంటల తీరు తెన్నులను ప్రభావితం చేస్తాయి. ఈ అంశాలు వ్యవసాయదారులు పురాతన పద్ధతులను ఉపయోగించి సాంప్రదాయిక పంటలను ఎక్కువగా పండించేందుకు దోహదం చేస్తాయి.

**4. ఆర్థికాంశాలు:** పంటల తీరును నిర్ణయించే అంశాలలో ధరలు, ఆదాయాలు, కమతం పరిమాణం, ఉత్పాదకాల లభ్యత మొదలైన ఆర్థికాంశాలు నేటి ఆధునిక సమాజంలో ప్రధానపాత్ర వహిస్తున్నాయి. వ్యవసాయ పంటల ధరలు, వ్యవసాయదారుల ఆదాయాలు, వివిధ పంటల సాగులో లాభదాయకత, ఒక్కొక్క పంటసాగులో ఎదురయ్యే నష్టభయం, కమతం పరిమాణం మొదలైన అంశాలు పంటల తీరుతెన్నులను ప్రభావితం చేస్తాయి.

**5. ప్రభుత్వం విధానం:** వివిధ పంటలకు సంబంధించిన ప్రభుత్వ విధానాలు, ఎగుమతులు, పన్నులు, సబ్సిడీలు, ఉత్పాదకాల సప్లయ్, పరపతి సప్లయ్ కు సంబంధించిన ప్రభుత్వ విధానాలు చాలా వరకు పంటల తీరుతెన్నులను ప్రభావితం చేస్తాయి.

**ప్ర. 2. వ్యవసాయరంగంలో ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ మరియు ఎగుమతుల ధోరణులలో వచ్చుచున్న మార్పులను వివరింపుము.**

అనాదిగా భారతదేశం వ్యవసాయక దేశం. అయితే వారు వ్యవసాయమును జీవనాధార కార్యకలాపంగానే భావించారేగాని లాభము సంపాదించగల వాణిజ్య కార్యకలాపంగా పరిగణించలేదు. కానీ స్వాతంత్ర్యానంతరము మన వ్యవసాయరంగంలో ఉత్పత్తి, వాటి ప్రాసెసింగ్, మార్కెటింగ్ మరియు ఎగుమతుల ధోరణులలో అనేక మార్పులు చోటు చేసుకున్నవి.

**A. వ్యవసాయరంగ ఉత్పత్తిలో మార్పులు:** అనేక సంవత్సరాలపాటు ఆహార పంటల ఉత్పత్తికి ప్రాధాన్యతనిచ్చిన మన వ్యవసాయరంగం నేడు వాణిజ్య పంటల ఉత్పత్తికి, పశుపోషణ, పాడి పరిశ్రమ, పట్టుపురుగుల పెంపకం, గొర్రెల పెంపకం వంటి వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల పట్ల ఆసక్తిని చూపుతున్నది. ప్రభుత్వం గూడా వాణిజ్య పంటలైన పత్తి, చెరకు, జనము, నూనెగింజలు, ఉద్యాన పంటలను పండించే రైతులకు కనీస మద్దతు ధరలు, సేకరణ ధరలు ప్రకటించుట ద్వారాను ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన వంగడాలు, పరపతి సౌకర్యం కల్పించుట మొ॥న విధాలుగా

సహాయమునందించుచున్నారు. చిన్న, సన్నకారు రైతులుగూడా నేడు ఆహారపంటలను పండించుటకు బదులుగా వాణిజ్య పంటలను పండించడం పట్ల మొగ్గు చూపుచుండుటచే వ్యవసాయరంగంలో కూడా వాణిజ్య ధోరణులు పెరిగిపోవుచున్నవి.

**B. వ్యవసాయరంగ ఉత్పత్తుల ప్రాసెసింగ్ ధోరణులలో మార్పులు :** చాలా వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియోగించుకోలేము. వాటిని వివిధ ప్రక్రియలు, పద్ధతుల ద్వారా వినియోగానికి అనువుగా మార్చుకోవలయును. ఈ ప్రక్రియనే "ప్రాసెసింగ్" (Processing) అందురు. ఉదా॥కు వరిధాన్యమును బియ్యంగా, నూనెగింజలను వంటనూనెగా, చెరకు నుండి పంచదార లేదా బెల్లం, పత్తి నుండి నూలు తీయుట మొ॥న ప్రక్రియలను "ప్రాసెసింగ్" అందురు. ఈ ప్రాసెసింగ్ ప్రక్రియలో గూడా నేడు అనేక మార్పులు చోటు చేసుకొనుచున్నవి. ఉదా : కు పండ్ల రసాల తయారీ, పచ్చళ్ళ తయారీ, బంగాళాదుంపల నుండి చిప్స్ తయారుచేయుట, పంచదార కర్మాగారము నుండి మొలాసిస్ వంటి ఉపపదార్థాలనుపయోగించి ఆల్కహాలు, సోడాగ్యాస్, పశువుల దాణా తయారీ, చెరకు పిప్పిని, వరిగడ్డిని ప్యాకింగ్ అట్ట పెట్టెల తయారీకి, తవుడు నుండి వంటనూనె తీయుట మొ॥న నూతన పోకడల వలన రైతాంగము తమ ఆదాయాలను
పెంచుకొనగలుగుచున్నారు.

**C. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ ధోరణులలో మార్పులు :** వ్యవసాయ మార్కెటింగ్ లోని వివిధ దశలను కలుపుకొని ప్రస్తుత ధరల వద్ద రైతులు తమ ఉత్పత్తులను విక్రయించే ప్రక్రియ వ్యవసాయమార్కెటింగ్ అందురు.

పూర్వం రైతులు తమ ఉత్పత్తులను తమ తమ గ్రామాలలోను, దగ్గరలోనున్న పట్టణ కేంద్రాల మార్కెట్ లోను, మండలాలలోను, సంతలలోను విక్రయించేవారు. చాలా సందర్భాలలో రైతులు వ్యాపారులు, దళారుల మోసాలకు గురై గిట్టుబాటు ధరలను పొందలేకపోయేవారు. అయితే నేడు వ్యవసాయ మార్కెటింగ్ ప్రక్రియలో గూడా అనేక మార్పులు చోటుచేసుకొనుచున్నవి. రైతులకు గిట్టుబాటు ధరలను లభింపచేయుటకు ప్రభుత్వం నియమబద్ధమైన లేదా క్రమబద్ధమైన మార్కెట్లను, సహకార విక్రయ సంఘాలను నెలకొల్పుచున్నది. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు "రైతు బజార్ల" ఏర్పాటు చేసినవి. వీటి వలన రైతులకు, వినియోగదార్లకు లాభం కలుగుచున్నది. అదే విధంగా "ఒప్పందపు వ్యవసాయం" (contract farming) ప్రక్రియను కొన్ని వ్యవసాయాధారిత పరిశ్రమలు అనుసరించుచున్నవి. ఇటీవలి కాలంలో ప్రభుత్వం "-మార్కెటింగ్ విధానాన్ని ప్రోత్సహించుచున్నది.

**D. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల ధోరణులలో మార్పులు:** చాలా కాలం వరకు భారతదేశపు ఎగుమతులలో ముడిపత్తి, పొగాకు, సుగంధ ద్రవ్యాలు, కాఫీగింజలు, టీ ఆకు మొ॥న వ్యవసాయ సంబంధిత ముడి వస్తువులు ప్రధాన పాత్ర వహించేవి.

కానీ నేడు వ్యవసాయ వస్తువుల ఎగుమతుల ధోరణులలో గూడా మార్పులు చోటు చేసుకున్నవి. ముడిపదార్థాలకు బదులుగా వాటితో ఉత్పత్తి చేయబడిన నూలు వస్త్రాలు, సిగరెట్లు, పంచదార, కాఫీ పొడి, టీపొడి, బియ్యం, పసుపు, కారం, యాలుకలు, లవంగాలు, జీడిపప్పు, పండ్లరసాలు, పచ్చళ్ళు మొ॥న పూర్తిగా తయారైన వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేయబడుచున్నవి. దీని వలన రైతులకు అధిక ఆదాయం వచ్చుటయేగాక ప్రభుత్వానికి విలువైన విదేశీ మారక ద్రవ్యం గూడా సమకూరుతున్నది.

ఈ విధంగా మన వ్యవసాయ ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ మరియు ఎగుమతుల ధోరణులలో అనేక మార్పులు చోటుచేసుకొనుచున్నవి.

**ప్ర. 3. ఆంధ్రప్రదేశ్లో వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ ప్రక్రియలో వచ్చిన ధోరణులను వివరింపుము.**

వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ లో ప్రాసెసింగ్ (Processing) ప్రక్రియ ఒక విభాగము. అనేక వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియోగించుకోలేము. వీటిని వివిధ ప్రక్రియలు, పద్ధతులు ద్వారా వినియోగానికి అనువుగా మార్చుకోవలయును. ఈ ప్రక్రియను "ప్రాసెసింగ్" అందురు. ఉదా : కు వరి ధాన్యమును బియ్యముగా, నూనెగింజలను వంటనూనెగా, పప్పుధాన్యాలను వినియోగానికి అనువుగా, చెరకును పంచదార లేదా బెల్లముగా, పత్తి నుండి దారము తీసేదానిని వస్త్రముగా మార్చే ప్రక్రియను ప్రాసెసింగ్ గా పేర్కొనవచ్చును. ఈ ప్రాసెసింగ్ ప్రక్రియలో అనేక నూతన ధోరణులు గూడా ప్రవేశించినవి.

వ్యవసాయ ఉత్పత్తులను అవి పండిన రూపంలో అనగా ముడి పదార్థాలుగా విక్రయించినచో అటువాటిని పండించిన రైతులకుగాని, ప్రభుత్వానికిగానీ తగినంత ఆదాయము లభించదు. కనుక రైతుల ఆర్థిక పరిస్థితులుగానీ, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులుగానీ మెరుగుపడవు. అందువలన సాధ్యమైనంత మేరకు వ్యవసాయ ఉత్పత్తులను వినియోగ వస్తువులుగా మార్పు చేయగల ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలయును. బియ్యం మిల్లులు, పంచదార మిల్లులు, నూనె మిల్లులు, బట్టల మిల్లులు, జనపనార మిల్లులను ప్రోత్సహించడంతో బాటు ప్రభుత్వం పట్టువస్త్రాల తయారీ, పచ్చళ్ళ తయారీ, పండ్లరసాల తయారీ, చుట్టలు, బీడీలు, సిగరెట్ల తయారీ, బంగాళాదుంపతో చిప్స్ తయారుచేయుట మొ॥న అనేక నూతన వ్యవసాయ ప్రాసెసింగ్ ప్రక్రియలను ప్రోత్సహించవలయును. ఆ విధంగా చేసినచో వ్యవసాయరంగం నుండి ప్రభుత్వానికి అధికశాతం ఆదాయం సమకూరుటయేగాక రైతుల ఆదాయాలు గూడా పెరిగి వారి జీవన ప్రమాణం, పొదుపు చేసే శక్తి, పెట్టుబడి పెట్టే శక్తి గూడా పెరిగి దేశ సత్వర ఆర్థికాభివృద్ధికి అవకాశం ఏర్పడును. వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయుట ద్వారా సంపాదించిన విదేశీ మారక ద్రవ్యంతో దేశ ఆర్థికాభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయవచ్చును.

ఈ క్రింద పేర్కొన్న పరిశ్రమలు వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ కు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడతాయి.

**A. వ్యవసాయ ముడి పదార్థాల ప్రాసెసింగ్:** ధాన్యం మిల్లులు, నూనెమిల్లులు, కాటన్ జిన్నింగ్ మిల్లులు, నార ఉత్పత్తులు, పాల ఉత్పత్తులు మొ||నవి వ్యవసాయ ముడి పదార్థాల ప్రాసెసింగ్ పరిశ్రమలు.

**B. పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్ సంస్థలు:** ప్యాకింగ్, నిల్వచేయుట, పచ్చళ్ళు, పండ్లరసాలు, జామ్ తయారీ, చిప్స్ తయారీ వంటి ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ సంస్థలు.

**C. వ్యవసాయ ఉప - ఉత్పత్తులను (Bye products) ఉపయోగించే పరిశ్రమలు:** పంచదార మిల్లుల నుండి ఉపపదార్థంగా లభ్యమయ్యే మొలాసిస్ నుండి ఆల్కహాలు తయారుచేయుట, చెరకు పిప్పిని ప్యాకింగ్ అట్టలు తయారుచేయుట, స్పిన్నింగ్ మిల్లుల వ్యర్థాల నుండి దుప్పట్లు తయారుచేయుట, వరి తవుడు నుండి వంటనూనె, పశువుల దాణా తయారుచేయుట.

ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ ను ప్రోత్సహించినచో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుటయేగాక గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు జరిగే ప్రజల వలసను గూడా నివారించవచ్చును.

ఈ విధంగా వ్యవసాయ వస్తువుల ప్రాసెసింగ్ లో అనేక నూతన పోకడలు సంభవించుచున్నవి. చిన్న, సన్నకారు రైతుల ఆదాయాలు పెరిగినవి. వ్యవసాయం పై ఆధారపడిన వారికి సంవత్సరకాలం అంతా ఉపాధి లభించి గ్రామీణ నిరుద్యోగిత నిర్మూలనకు తోడ్పడి, గ్రామీణ పేదరిక నిర్మూలన, ఆర్థిక అసమానతల తగ్గింపుకు తోడ్పడుటలో గూడా వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ కార్యకలాపాలు ఎంతగానో తోడ్పడుచున్నవి.

**ప్ర. 4. భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల ధోరణులలో వచ్చుచున్న మార్పులను వివరింపుము.**

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయరంగం కీలకమైనదేగాక వెన్నెముక వంటిది. పారిశ్రామికీకరణ ప్రక్రియ ప్రారంభం అయి ఆరుదశాబ్దాలు గడచినప్పటికీ నేటికి మనదేశం నుండి ఎగుమతి అయ్యే వస్తువులలో దాదాపు 50 శాతానికి పైగా వస్తువులు వ్యవసాయ ఆధార వస్తువులే. భారతదేశపు అంతర్జాతీయ వ్యాపారంలో వ్యవసాయరంగం పాత్రను ఈ క్రింద వివరించటమైనది.

అంతర్జాతీయ వ్యాపారంలో భారత వ్యవసాయరంగం కీలక పాత్ర పోషించుచున్నది. చాలా కాలం వరకు మన వ్యవసాయ ఉత్పత్తులలో ప్రధానంగా 3 రకాల ఉత్పత్తులైన నూలు వస్త్రాలు, జనుము, టీలు అంతర్జాతీయ ఎగుమతులలో 50 శాతం వరకు ఉండేవి. వీటికి ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను గూడా కలిపినచో మన మొత్తం విదేశీ వ్యాపారంలో వ్యవసాయ రంగం వాటా 70 శాతానికి చేరును. ప్రస్తుతం భారతదేశం పతి. పొగాకు, సుగంధ ద్రవ్యాలు, పంచదార, బియ్యం, కాఫీ, టీ, చేపలు, మాంసం, పండ్లు, పప్పు ధాన్యాలు, నూనెపిండి, జీడిపప్పు మొదలైన వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతిచేసి విలువైన విదేశీ మారక ద్రవ్యమును సంపాదించుచున్నది. భారతదేశంలో ప్రధానమైన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల విలువను ఈ క్రింది పట్టికలో చూపబడినవి. భారతదేశపు ప్రధాన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల విలువ (కోట్లరూ||లలో).

| సంవత్సరం | మొత్తం ఎగుమతులు | ఎగుమతి చేసిన వ్యవసాయ ఉత్పత్తుల విలువ | వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి శాతం |
|---|---|---|---|
| 1960-61 | 642 | 284 | 44.2 |
| 1970-71 | 1,535 | 487 | 31.7 |
| 1980-81 | 5,711 | 2057 | 30.7 |
| 1990-91 | 32,553 | 6317 | 19.4 |
| 2000-01 | 2,03,571 | 28,582 | 14.0 |
| 2010-11 | 11,42,922 | 1,11,393 | 9.7 |
| 2011-12 | 14,65,959 | 1,80,279 | 12.3 |

పై పట్టికలోని గణాంక వివరాలను పరిశీలించినచో మనదేశం నుండి ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులు విలువ క్రమంగా పెరుగుచున్నది. 1960-61లో మనదేశం ఎగుమతిచేసిన మొత్తం వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల విలువ 284 కోట్ల రూపాయలు కాగా 2011-12 నాటికి ఈ విలువ 1,80, 279 కోట్ల రూపాయలకు పెరిగినది. మొత్తం ఎగుమతుల విలువలో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల విలువను శాతంలో పరిశీలించినచో 1960-61 లో 44.2 శాతం ఉండగా 2011 - 12 నాటికి అది 12.3 శాతానికి తగ్గినది. ఎగుమతుల విలువలో వ్యవసాయ ఉత్పత్తుల విలువ పెరిగినప్పటికి శాతం రూపంలో తగ్గినది. ఇందుకు కారణం 1991 తర్వాత మనదేశంలో ప్రవేశపెట్టబడిన నూతన అర్థిక సంస్కరణలు - సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ - ఫలితంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల విలువ పెరిగినది. నూతన ఆర్థిక సంస్కరణలలో భాగంగా భారత ప్రభుత్వం 1991లో వ్యవసాయ వస్తువుల ఎగుమతి నిషేధ వస్తువుల జాబితాను రద్దు చేసినది. మూలధన వస్తువుల ఎగుమతుల అభివృద్ధి పథకమును వ్యవసాయరంగానికి వర్తింపచేసినది. దీని వలన వ్యవసాయరంగంలో పెట్టుబడులు పెరిగినవి. ఎగుమతులకు ప్రత్యేకంగా కేటాయించిన ప్రాంతాలలో వ్యవసాయ సంబంధిత సంస్థలను నెలకొల్పవచ్చును.

ఇది వరకు కంట్రోల్సు, లైసెన్సులు కావలసిన కొన్ని వ్యవసాయ వస్తువులను ఈ నిబంధనల నుండి తొలగించుట జరిగినది. ఉదా||కు ఆవాలు, కొబ్బరి ,అయితే, సరళీకృత విధానం పారిశ్రామికరంగానికి వర్తించిన విధంగా ప్రభుత్వం వ్యవసాయరంగానికి వర్తింపచేయుటలో విఫలమైనది. అందువలన మనదేశం నుండి జరిగే వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల శాతం మెరుగుపడలేదు.

## SHORT ANSWER QUESTIONS

### ప్ర. 1. అంతర్జాతీయ వర్తకంలో వ్యవసాయరంగపు పాత్రను వివరింపుము.

భారతదేశపు వ్యవసాయరంగం అంతర్జాతీయ వర్తకంలో ప్రధాన పాత్ర వహించుచున్నది. ముఖ్యంగా వ్యవసాయోత్పత్తులైన కాఫీ, టీ, నూనెగింజలు, పొగాకు, సుగంధ ద్రవ్యాలు మొ||వి ప్రధాన ఎగుమతులుగా చెప్పవచ్చును. మనదేశపు మొత్తం ఎగుమతులలో దాదాపు 50 శాతం వ్యవసాయరంగానికి సంబంధించినవేనని మనం అర్థం చేసుకోవలయును. ఇక వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులైన జనపనార, జౌళివస్త్రాలు, పంచదార తదితరములు మన మొత్తం ఎగుమతులలో 20 శాతం వరకు ఉన్నవి. అన్నీ కలిపి చూచినచో మన మొత్తం ఎగుమతులలో 70% మేరకు ఉండి 1950-51 నాటికి ప్రధాన ఎగుమతులుగానున్నవి.

**భారతదేశం ఎగుమతులు-దిగుమతుల ధోరణులు**

| | 2014 | 2015 | 2016 | 2017 (అంచనా) |
|---|---|---|---|---|
| మొత్తం ఎగుమతులు | 35.1 | 29.1 | 27.1 | 22.4 |
| మొత్తం దిగుమతులు | 22.2 | 22.3 | 23.3 | 23.7 |

పై పట్టికలోని వివరాలను పరిశీలించినచో భారతదేశంలో మొత్తం ఎగుమతులు 2014లో 35.1 శాతం ఉన్నది. 2017 (అంచనా) ప్రకారం 22.4 కి తగ్గినట్లు చెప్పవచ్చు. మొత్తం దిగుమతులు 2014 లో 22.2 ఉన్నట్లయితే 2017 (అంచనా) ప్రకారం 23.7 కి

పెరిగింది. దీనిని బట్టి మనదేశంలో మొత్తం దిగుమతులలో వ్యవసాయరంగపు దిగుమతులు పెరుగుదల స్వల్పంగా ఉన్నట్లు అర్థం అవుతుంది.

**ప్ర. 2. ఎ.ఎఫ్. టి. ఎస్థాపించిన తర్వాత, భారత వ్యవసాయ ఎగుమతులు, దిగుమతులు దిశను వివరింపుము.**

అందుబాటులో నున్న దత్తాంశాలు పరిశీలించినచో భారత వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి - దిగుమతుల దశలో ఏ దేశాలు ప్రాముఖ్యత కలిగి ఉన్నాయో అర్థమగును. 2000-06 సం॥రాల మధ్య చైనా, భారతదేశంలో, ఆసియా స్వేచ్ఛా వ్యాపార ఒప్పందాలు గల దేశాల గ్రూప్లో ఉన్నందువలన వీటి మధ్య విదేశీ వ్యాపారం విపరీతంగా పెరిగినది.

భారతదేశానికి, చైనాకి వ్యవసాయోత్పత్తుల అంతర్జాతీయ వ్యాపారం చాలా తక్కువగా నున్నది. 2004-06 మధ్య కాలంలో ఇది 5-6 శాతం మధ్య భారతదేశం ఉండగా, ఇది. చైనాకు 3 శాతం మాత్రమే. పై వాటాలు ఎగుమతులు - దిగుమతులు రెండింటిలోనూ చైనాకు ఒకే మాదిరిగా ఉండగా భారతదేశానికి ఎగుమతులు శాతం ఉండగా, దిగుమతులు 4 శాతంగానున్నవి. సాపేక్షికంగా వ్యవసాయేతర వ్యాపారం త్వరగా పెరిగినందు వలన వ్యవసాయ వ్యాపారం మొత్తంలో తగ్గుతూ ఉండి, ముఖ్యంగా ఎగుమతుల విషయంలో భారతదేశం, చైనాలలో ద్యోతకం అవుతున్నది.

వ్యవసాయ వ్యాపారంలో చైనా వ్యాపారం ఎక్కువ శాతం భారతదేశం కంటే మిగతా దేశాలలో ఉన్నది. మొత్తం దిగుమతులలో 60 శాతం అమెరికా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలతో ఉండగా, ఎగుమతులు జపాన్, కొరియా, ఐరోపా దేశాలతో కలిపి 50 శాతంగా నున్నది. ఆసియా స్వేచ్ఛా వ్యాపార సమూహము (Asian Free Trade Associations - AFTA) వ్యాపారం చైనా, భారతదేశాల మధ్య ఉండగా, ఇందులో 70 శాతం ఎ.ఎఫ్.టి.ఎ. అంతర్భాగమైన దేశాల మధ్య ఉన్నది. ఎ.ఎస్.టి.ఎఫ్. వ్యాపారం ఎక్కువ స్థాయిలో అమెరికా, ఐరోపా యూనియన్, లాటిన్ అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మధ్య ఉన్నది. భారతదేశపు వ్యవసాయ ఎగుమతులు వివిధ దేశాలకు జరుగుతున్నప్పటికీ దిగుమతులలో 44 శాతం ఎ.ఎఫ్.టి.ఎ. చైనా నుండి ఉండటమేగాకుండా, దీనిలో ఎక్కువశాతం పాంఆయిల్ దిగుమతులకొరకే.

**ప్ర. 3. విదేశీ మారకమును సంపాదించుటలో పూలతోటల పెంపకం పాత్ర.**

మనదేశంలో పూలతోటల పెంపకానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నది. పూలు అలంకరణలలో ఉపయోగించే సరుకుగా ఉపయోగపడును. నేడు ప్రపంచ వ్యాప్తంగా పూలతోటల పెంపకం ఎంతో వ్యాపార సామర్థ్యం కలిగి ఉన్నది. దీని ద్వారా విదేశాలనుండి ఎంతో విదేశీ మారక ద్రవ్యమును సంపాదించవచ్చునని తెలియుచున్నది. ఈ పూలతోటల పెంపకం ప్రతి సం||రము 10-12 శాతం మేరకు వృద్ధి చెందుతున్నదని చెప్పవచ్చును. ఆక్ స్ట్రోమెరియా, కార్పొరేషన్, క్రిసంత మమ్, గులాబీలు, ఆర్చిడ్స్ అరియారికమ్, తులిప్ మొ||న వానికి అంతర్జాతీయ మార్కెట్లో అలంకార ప్రదమైన పంటగా పేరు పొందినది.క్రిస్మస్ వంటి పండగలలో కొన్ని ముఖ్యమైన పూలను అలంకారానికి ఉపయోగించుట జరుగును. మనదేశ వాతావరణ పరిస్థితులు పూలతోటల పెంపకానికి బాగా అనుకూలంగా ఉన్నందున కేంద్ర ప్రభుత్వం దేశాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పూలతోటల పెంపకాన్ని ప్రోత్సహించుచున్నది. పూలతోటల పెంపకం ద్వారా ఈక్రింది ప్రయోజనాలు ఉన్నవి. అవి :

1) పూలతోటల పెంపకం కొద్ది పెట్టుబడులతో అధిక లాభాలు పొందే అవకాశం ఉన్నది.

(2) ప్రపంచ మార్కెట్లో ఈ పరిశ్రమ వృద్ధి రేటు 10 నుండి 12 శాతం వరకు ఉన్నది. అదే స్థానిక మార్కెట్లలోనైతే 23 నుండి 30 శాతం వరకు వృద్ధి రేటు ఉండవలయును.

(3) దేశ వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఇతర దేశాలతో ఈ ఉత్పత్తుల అమ్మకాల పై ఒప్పందాలను చేసుకోవచ్చును.

(4) తక్కువ కాలంలో పూల తోటల ఉత్పత్తులు చేతికి వస్తాయి. రైతుల చేతికి త్వరగా ఆదాయం వచ్చును.

(5) పూలతోటల పెంపకాన్ని సమర్థులు నిర్వహించినచో అధిక ఉద్యోగ అవకాశాలను కల్పించుటయేగాక అధిక లాభాలను గూడా పొందవచ్చును.

**ప్ర. 4. వ్యవసాయ ఉత్పత్తుల ప్రభావం.**

వ్యవసాయ పంటలను ముఖ్యంగా రెండు పంటలుగా విభజించారు.

**(a) ఆహారపంటలు:** వరి, గోధుమ, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు ముఖ్యమైన ఆహార పంటలు.

**(b) ఆహారేతరపంటలు:** ప్రత్తి, పొగాకు, జనుము ముఖ్యమైన ఆహారేతర పంటలు.

మనం స్వాతంత్ర్యం పొందిన నాటి నుంచి ముఖ్యమైన వర్షాధార పంటలు వాటి ఉత్పత్తి సామర్థ్యాలను పరిశీలించినప్పుడు వివిధ దశలు కనిపిస్తాయి. నూనెగింజలు ఉత్పత్తి గత యాభై సంవత్సరాలలో రెట్టింపు అయింది. సాగునీటి లభ్యత ఉన్న భూముల విస్తీర్ణం పెరగటం ఈ పెరుగుదలకు ఒక కారణం. పప్పుధాన్యాల ఉత్పత్తి సామర్థ్యాన్ని పరిశీలిస్తే కూడా ఇదే పరిస్థితి ఉంది. కొన్ని ముతక ధాన్యాలయిన మొక్కజొన్న, ఇతర తృణధాన్యాల ఉత్పత్తి స్థాయి పెరిగింది. వీటి పెరుగుదలకు సంకరజాతి విత్తనాలు అందుబాటులోకి రావడం ముఖ్యకారణం. మొత్తం మీద వర్షాధారంగా సాగయ్యే భూముల ఉత్పత్తి హెక్టారుకు ఒక టన్ను ఉంటే నీటిపారుదల సౌకర్యాలు ఉన్న భూములలో మాత్రం హెక్టారుకు మూడు టన్నులు ఉంది.

ఇతర పంటల కింద ఉన్న భూమి విస్తీర్ణాన్ని వైశాల్యంతో పోలిస్తే ము. ఆహారధాన్యాలు పండించే భూమి వైశాల్యంలో పెరుగుదల గణనీయంగా ఆంధ్రప్రదేశ్ లో పంటల తీరులో క్రింది లక్షణాలను గుర్తించవచ్చు. అవి:

(1) మొత్తం సాగుబడి అయ్యే భూమిలో ఆహార పంటల భూమి ప్రాధాన్యం వహిస్తుంది.

(2) ఆహార పంటలలో పప్పుధాన్యాలను పండించే భూమి తగ్గుదలలో ఉంటుంది

(3) ఆహారేతర పంటల భూమి పెరుగుదలశాతం, ఆహార పంటల కంటే ఎక్కువగా ఉంది.

ఆహార, ఆహారేతర మొత్తం పంటల విస్తీర్ణం 2002 -03లో 73.22 లక్షల హెకారు నుంచి క్రమంగా పెరిగి 2007-08 నాటికి 85.47 లక్షల హెక్టార్లకు పెరిగింది. అయితే ఆ తర్వాత కొంత తగ్గినట్లు తెలుస్తుంది. 2010-11 సంవత్సరంలో మొత్తం పంటల విస్తీర్ణం గరిష్టంగా, 86.44 లక్షల హెక్టార్లకు చేరింది. 2002-15 మధ్య కాలంలో మొత్తం పంటల కింది భూమి విస్తీర్ణం నిలకడగా లేక మార్పులు చెందుతున్నట్లు గ్రహించవచ్చు. ఆహారేతర పంటల కింది భూమి విస్తీర్ణంలో మార్పులే దీనికి కారణం.

ఆహార పంటలైన వరి, గోధుమ, చిరుధాన్యాలు, పప్పుధాన్యాల కింద ఉన్న భూమి, విస్తీర్ణం, 2002-03లో, 47.91 లక్షల హెక్టార్లు నుంచి 2014-15లో 52.02 లక్షల హెక్టార్లకు చేరుకుంది. అంటే ఆహార పంటల కింది భూమి విస్తీర్ణం సగటున సంవత్సరానికి 31550 హెక్టార్లు పెరిగి ఈ 13 సంవత్సరాల కాలంలో 4.10 లక్షల హెక్టార్ల వృద్ధిని నమోదు చేసింది. 2002-2008 సంవత్సరాలలో క్రమంగా పెరిగిన ఆహార పంటల కింది విస్తీర్ణం ఆ తర్వాత అనేక మార్పులు చెందాయి.

*ప్ర. 5. ప్రధాన ఆహార పంటలు.*

ఆహార పంటల విస్తీర్ణం కృష్ణా, తూ.గోదావరి, ప. గోదావరి, గుంటూరు, కర్నూలు జిల్లాల్లో అధికంగా ఉంది. రాష్ట్రంలోని ఆహార పంటల కింది విస్తీర్ణం మొత్తంలో 54.11 శాతం ఈ అయిదు జిల్లాల్లో ఉంది. రాయలసీమలోని మిగిలిన చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాలో ఆహారపంటల విస్తీర్ణం అత్యల్పంగా ఉంది. ప్రాంతాల వారీగా విశ్లేషిస్తే రాష్ట్రంలో ఆహారపంటల కింది భూవిస్తీర్ణంలో నాలుగవ వంతుకంటే తక్కువ రాయలసీమలోనూ, 75.56 శాతం కోస్తాంధ్ర ప్రాంతంలో ఉన్నట్లు తెలుస్తుంది.

ఆహారధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు మొత్తాన్ని ఆహార పంటల మొత్తంగా పరిగణిస్తారు. పట్టికలో వివరాల ప్రకారం రాష్ట్రంలో ఆహారధాన్యాలు, చిరుధాన్యాల కింద ఉన్న విస్తీర్ణం మార్పులు చెందుతూ 2009-10లో 27.32 లక్షల హెక్టార్ల నుంచి 2014-15 నాటికి 29.21 లక్షల హెక్టార్లకు పెరిగింది. అంటే సగటున ప్రతి సంవత్సరం ఆహారధాన్యాలు చిరుధాన్యాల ఉత్పత్తి 2.54 లక్షల టన్నులు పెరిగింది.

పప్పుధాన్యాలు కింది విస్తీర్ణం 2009-10 నుంచి 2012-13 వరకు పెరిగి ఆ తర్వాత తగ్గింది. అయితే వీటి ఉత్పత్తి 2009-15 మధ్య కాలంలో తక్కువ మార్పులు చెందినది. ఈ కారణాల వల్ల మొత్తం ఆహార పంటల కింది భూమి విస్తీర్ణంలో కూడ మార్పులు తక్కువగా నున్నవని తెలుస్తుంది. అయితే ఆహారపంటల మొత్తం ఉత్పత్తి సగటున సంవత్సరానికి 2.30 లక్షల టన్నులు పెరిగింది.

నూనెగింజల కింది విస్తీర్ణం 2010-15 మధ్య 4.59 లక్షల హెక్టార్లు తగ్గింది. అంటే సగటున సంవత్సరానికి 0.92 లక్షల హెక్టార్లు తగ్గింది. అయితే నూనె గింజల ఉత్పత్తి 2010-15 మధ్యకాలంలో చాలా మార్పు చెందిన తగ్గినట్లుగానే తెలుస్తుంది.

హెక్టారుకు ' నూనె గింజల ఉత్పత్తిలో రాష్ట్ర సగటు 1.05 టన్నులుగా ఉండగా రాయలసీమ సగటు 0.49 టన్నులు, కోస్తాంధ్ర సగటు 3.75 టన్నులుగా ఉంది. ఈ వ్యత్యాసాలకు భూసారం, నీటిపారుదల సౌకర్యాలలోని వ్యత్యాసాలే కారణమని చెప్పవచ్చు.

రాష్ట్రంలోని మొత్తం పప్పుధాన్యాల విస్తీర్ణంలో 60.0 శాతం కోస్తాంధ్రలోనూ, 40.0 శాతం రాయలసీమలోనూ ఉంది. అయితే మొత్తం నూనె గింజల విస్తీర్ణంలో దాదాపు 23.0 శాతం రాయలసీమలోనే ఉంది. ఈ విషయాలను బట్టి ఆహారధాన్యాల విస్తీర్ణంలో కోస్తాంధ్రప్రాంతం, నూనెగింజల విస్తీర్ణంలో రాయలసీమ ప్రాంతం విశిష్టతలను కలిగి ఉన్నాయి.

***